Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 261 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :261 | గురువారం 18 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

- నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోదీ
- "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు
- దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది
- దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం"
- దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు.


# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం




- ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి.
- గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు
- వాజ్‌పేయీ హాయంలోనే టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయి
- మౌలిక సదుపాయాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు
- ఐటీ రంగంలో భారత్ చాలా బలంగా ఉంది
- గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోంది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ పురోగతిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడారు. "సరైన సమయంలో సరైన నాయకుడు.. ప్రధాని మోదీ. 75వ జన్మదినం జరుపుకొంటున్న మోదీకి శుభాకాంక్షలు. ప్రధాని మోదీ దేశానికి అతిపెద్ద ఆస్తి. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదు. వాజ్‌పేయీ హాయంలోనే టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయి. మౌలిక సదుపాయాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే.. రెండో తరం సంస్కరణలు నేను తీసుకువచ్చాను. ఐటీ రంగంలో భారత్ చాలా బలంగా ఉంది. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోంది. - మిగతా3లో



## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

- చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది
- దేశ ఓటర్లను విశ్వసించడం లేదు
- హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది
- ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది"
- కేంద్ర మంత్రి అమిత్ షా




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

## ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి



- సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయి
- పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఇంటర్నెట్ డెస్క్:**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు వివరించారు. "భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. - మిగతా3లో

## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.






## జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయి
- అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి
- పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం




- అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం
- ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీటిని ఇస్తాం
- ఖజానా ఖాళీ అయినా గౌరవ సీఎం అపార అనుభవంతో అభివృద్ధి వైపు పరుగులు
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో పనులు చేపడుతున్నాం
- ముఖ్యమంత్రి స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు
- పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ సాకారంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌ను డంపింగ్ యార్డు రహితంగా మార్చేందుకు వినూత్న విధానాలను అనుసరిస్తున్నామని, పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాకారంలో ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి.నారాయణ పిలుపునిచ్చారు. మంత్రివర్యులు పి.నారాయణ బుధవారం విజయవాడ - మిగతా3లో

# ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున
- జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ అమ్ముకునే ప్రయత్నం
- "అసలు మెడికల్ కాలేజీల కోసం చంద్రబాబు, జగన్‌లలో ఎవరు కృషి చేశారో చర్చించే దమ్ము టీడీపీ నేతలకు ఉందా?
- చివరికి జగన్ ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసే ఆలోచన చేయటం సిగ్గుమాలిన చర్య
- రెండు రోజులపాటు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఏం నిర్ణయం తీసుకున్నారు?.
- "యూరియా కొరత నుండి గిట్టుబాటు ధరల వరకు అన్నివిధాలా రైతులు నష్టపోతున్నా పట్టించుకోవటం లేదు.



# జిల్లా సమీక్షా సమావేశమునకు హాజరైన కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షతన తిరుపతి నగరం నందు నిర్వహించడం జరిగినది. ఈ సమీక్ష సమావేశం నందు ఓట్ చోర్ పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలలోకి ఏ విధంగా తీసుకుని వెళ్లాలి ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఓట్ల చోరీ కి ఏ విధంగా పాల్పడుతుంది ఈ.వీ.ఎం ద్వారా ఓట్ల చోరీ ఏ విధంగా జరుగుతుంది . ఈ ఓట్ల చోరి ప్రజలకు తెలిసే విధంగా ప్రజలను చైతన్యపరిచి రాబోవు రోజుల్లో బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమం ఉండాలని తెలిపారు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజలకు సమాన హక్కులు కల్పించుటలో భాగంగా ప్రతి ఒక్కరికి ఓట్లను రాజ్యాంగం వల్ల కలిగిందని అటువంటి ఓట్లను ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ప్రజల కోరిక మేరకే ప్రభుత్వాలు కొలువు అవుతాయని కానీ ఈ ఎన్.డి.ఏ కూటమి ఈ.వీ.ఎంల ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ప్రజల



అభిప్రాయాలను కూని చేస్తున్నారని ఈ ఓట్ల చోరీ పై కాంగ్రెస్ పార్టీ న్యాయం జరిగే వరకూ పోరాటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ మురళి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాబు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, కేకేసి జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో వెంకటేశ్వరరావును స్వాగతించిన వివిధ శాఖల అధికారులు.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
వీకోట మండలానికి నూతనంగా విచ్చేసిన వెంకటేశ్వరరావును తన చాంబర్లో సచివాలయ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు వేరువేరుగా కలసి దుశ్శాలువ పూలమాలతో స్వాగతించినారు.

## రెండవ రోజు ఉత్సాహంగా ప్రారంభమైన ఆటల పోటీలు



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
వీకోటపట్టణంలోని బాలల ఉన్నత పాఠశాలలో రెండవ రోజు కూడా విద్యార్థిని విద్యార్థుల మధ్య ఉత్సాహంగా ఆటల పోటీల్లో ప్రారంభమైనాయి. ఈ పోటీలకు గాను మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల టీమ్లతో ప్రారంభించి నారు, జూనియర్, సీనియర్ బాలబాలికల కు వేరువేరుగా పోటీలు నిర్వహించినారు. డివిజనల్ స్థాయిలో ఎంపికలు చేయడ మైనది. నేటి కార్యక్రమాలకు ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీరామచంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎయం రంగనాథ్, చౌడప్ప, రాంబాబు, జీఎంఎస్ సుబ్బన్న, మండల ఎంఈఓ చంద్రశేఖరు, ఉపఎమ్ఈఓ మురుగేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ కోసం కృషి చేద్దాం సర్పంచ్ నాగేశం పిలుపు




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17 :**
దేశవ్యాప్తంగా ప్రారంభమైన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్"ను రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నాగేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్లు ఆరోగ్యవంతమైన మహిళలు%–% శక్తివంతమైన కుటుంబాల కోసం అందరూ కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ తేజస్విని, డాక్టర్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ "సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తాం"అన్నా రు.క్యాన్సర్, రక్తపోటు, డయాబెటిస్, గర్భిణీ పరీక్షలు, అనీమియా, టెలిమెడిసిన్, పోషకాహారం, రుతుక్రమ పరిశుభ్రత, తల్లి శిశు రక్షణ కార్డులు,రక్తదానం, అవయవ దానం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, వైద్యులు, ఎంఎల్హెచ్పీలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడ పోటీలలో సాయిబాబా స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
అన్నమయ్యజిల్లా పీలేరుపట్టణంలోరాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీలలో శ్రీ సాయి బాబా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్ 14 అండర్ 17 విభాగాల్లో కోకో కబడ్డీ పోటీల్లో విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ సురేంద్రబాబు విద్యార్థులు అభినందిస్తూ క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.

## చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం సుంకర చక్రధర్



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
అన్నమయ్యజిల్లా పీలేరు పేద విద్యార్థులకు వైద్య విద్య మరింత చేరువ కావాలని గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టిందని, వాటిని ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చక్రధర్ తెలిపారు. ఈ నెల 19న మదనపల్లి ప్రభుత్వవైద్య కళాశాల వద్ద విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు 15 ఏళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూడా రాష్ట్రానికి తీసుకురాలేదని, పైగా కేవలం ఏడాదిన్నర కాలంలోనే 2 లక్షల 15 వేల కోట్ల అప్పులు చేశారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,లోకనాథ్ రెడ్డి, లోకనాథం, దావూద్, జాకీర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల హృదయాలను తాకిన రేణిగుంట విమానాశ్రయ యాత్రి సేవా దివస్



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 17 :**
రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం జరిగిన "యాత్రి సేవా దివస్" కార్యక్రమా న్ని ఎయిర్ పోర్ట్స్ అథారిటీఆఫ్ ఇండియా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రయాణికులను తిలకం పెట్టి ఆహ్వానించడంతో ప్రారంభమైంది. అనంతరం ఎస్.వి. మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు రెండు విడతల్లో (ప్రతి విడత 60 నిమిషాలు) ప్రజలను అలరించేలా జానపద నృత్యాలు ప్రదర్శించారు. చెట్ల నాటకం కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, తిరుపతి విమానాశ్రయం ద్వారా ప్రయాణిస్తు న్న ప్రయాణికులు పాల్గొన్నారు. అదేవిదంగా పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారికి విమానాశ్రయం సందర్శన,క్విజ్,పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 114 మంది ప్రయాణికులు ఉచితవైద్యపరీక్షలు చేయించుకోగా, 46 మంది డ్రైవర్లు ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొన్నారు. అలాగే రక్తదాన శిబిరంలో 48 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అనేకమంది తమ వీడియో బైట్స్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో పాటు ఎయిర్‌పోర్ట్‌లో సెల్ఫీలు కూడా తీసుకున్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను పలు అంశాలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. పశు సంపదపై ఆధారపడి జీవించే రైతులనుంచి మందులకు డబ్బులు వసూలు చేస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పశువైద్యాధికారి పవన్‌ను ప్రశ్నించారు. నిత్యము రోగులతో రద్దీగాఉండే ప్రభుత్వ ఆసుపత్రి నందు 108సేవలు లేవని ఇటీవల దుర్గసముద్రం వద్ద ఆటోప్రమాదంలో దాదాపు 15 మంది కూలీలు గాయాల పాలయ్యారని అయితే 108 వాహనం లేకపోవడం వల్ల సొంత ఖర్చుతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారని జడ్పిటిసి దామోదర్ రాజు వైద్యాధికారిని మోనానునిలదీశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో నూతనంగా వాహనం మంజూరు, అయిందని అయితే ప్రస్తుతం వాహనం మరమ్మతు గురైన తర్వాత అత్యవసర సమయం కాబట్టి వెంటనే 108 వాహనం తెప్పించు కోవాల్సి ఉందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా 108 వాహనాన్ని వెంటనే ఆసుపత్రికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా నాడు నేడు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు ఆగిపోయాయని ఇలా అయితే చదువులు ఎలా సాగేదని ప్రశ్నించారు. దీనితోపాటు తాను మండల వ్యాప్తంగా గల చారాల పుదిపట్ల మేకల చిన్న పల్లి తదితర పాఠశాలల్లో తన సొంత నిధులు దాదాపు రూ 1.50 కోట్లు ఖర్చుపెట్టి భవనాలు ప్రహరీ గోడలు వంటివి నిర్మించాలని ఆయా పాఠశాలల్లో ఏవైనా కార్యక్రమాలు జరిగితే జడ్పిటిసిగా తనకు ప్రోటోకాల్ లేదని అయితే దాతగా అయిన గుర్తించి పాఠశాలల్లో ఏమి జరుగుతున్నాయో తెలపాలని ఎంఈఓ కేశవరెడ్డిని కోరారు. వీటితో పాటు పలు అంశాలపై అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు అనంతరం ఆయా శాఖల పనితీరును అధికారులు సభలో వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ తహసిల్దార్ పార్వతి ఇన్చార్జి ఎంపిటిఓ అహ్మద్ మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**



ఇబ్బందుల్లో విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కళాశాలలోకి మీరు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ఉన్న రాజకాలువ పూడ్చివేయడం, చట్టూ ఉన్న వ్యక్తులు మట్టిని తోలుకోవడం వల్ల నీరు కళాశాలలోకి ప్రవేశించినట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు. ఈ విషయమై గత మూడు నెలలుగా అధికారులకు తెలిపినప్పటికీ నామమాత్రంగా జెసిబితోపనులు చేయించారని శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరుతున్నారు. కళాశాలలోకి నీరు వచ్చేయడం వల్ల విష సర్పాలు ప్రవేశించి విద్యార్థులను భయాం దోళనకు గురిచేస్తోందని ఆయనఅన్నారు. కళాశాల చుట్టూ ఉన్న కాలువలు రాజ కాలవలను గుర్తించి దురాక్రమణలు తొల గిస్తేనే వర్షపు నీరు కళా శాలలోకి రావని అదేవిధంగా ప్రభుత్వజూనియర్ కళాశాల పక్కనే గోడను నిర్మించడం వల్ల అధికంగా నీరు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాల నుంచి తాసిల్దార్ వరకు నినాదాలు చేసుకుంటూ వచ్చి అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు కళాశాలను సందర్శించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కల్లుపల్లి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు సిబ్బంది చేతివాటం

### పెట్రోల్ పట్టకుండా మోసం చేస్తున్నారంటూ ఆరోపించిన బాధితులు
### యాజమాన్యం వచ్చి సమాధానం చెప్పే వరకు ఎవరికి పెట్రోల్, డీజిల్ పట్టనీయమంటున్న వినియోగదారులు
### పెట్రోల్ బంక్ ముందు ధర్నా నిరసన చేపట్టిన బాధితులు






**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17 :**
చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం కల్లుపల్లి వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు వినియోగదారులు ఆందోళన చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బంది పెట్రోల్ పట్టకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ పెట్రోల్ పట్టుకుంటే ఫుల్లుగా పోయారు సగం మాత్రమే పోస్తారని ఆరోపించారు. ఒకవేళ 500 రూపాయలు పెట్రోల్ పట్టుకుంటే 250 రూపాయలకు మాత్రమే బల్లలోకి పెట్రోల్ వస్తుంది మిగతా పోయకుండా మోసం చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఏదైనా ఇలానే మోసం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఇంత దగా చేస్తుంటే పెట్రోల్ బంక్ యాజమాన్యం కనీసం స్పందించడం లేదని ఆరోపించారు. ఎవర్ని పెట్రోలు డీజలు పట్టనీకుండా యాజమాన్యం వచ్చి తమకు సమాధానం చెప్పాలని నిలదీశారు. కూలి నాలి చేసుకునే మా కడుపులు కొట్టడం ఏంటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బసవేశ్వర స్వామి భూములను పరిశీలించిన ఆర్.డీ.ఓ



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం మఠం గ్రామపంచాయతీలో గల కురుబకుల ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి భూములు కొందరు కబ్జాదారులు ఆక్రమించుకోవడం వలన కురబ కుల పెద్దలు, కురబ కులస్తులు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేయగా ఆయన చొరువతో ఆర్డిఓ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి బుధవారం దేవాలయం భూముల వద్దకు వచ్చి రికార్డులను పరిశీలించి త్వరలోనే కబ్జాదారుల నుండి విముక్తత కలిగిస్తామని ఆర్డీవో హామీ ఇవ్వడంతో ఆయనకు కురుబ కులస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబకుల రాష్ట్ర డైరెక్టర్ రాజగోపాల్, కడ అడ్వైజర్ రామచంద్ర, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, కుప్పం ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ మంజునాథ్ గౌడ్, కుప్పం మార్కెట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, శాంతిపురం మండల కురుబకుల అధ్యక్షులు చంద్రశేఖర్, బిరేష్, మంజునాథ్, పార్థసారథి, కదిరప్ప, మరియు 3 రాష్ట్రాల కురుబ కుల పెద్దలుపెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## బైరుపల్లి గ్రామానికి విచ్చేసిన డిస్టిక్ డివిజనల్ రెవెన్యూ అధికారి.

**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్17:**



గుత్తాధిపత్యం పై, గుత్తేదారులు అధికారులకు క్వారీ పనుల ఉత్తర్వుల కోసం విన్నవించుకున్న నేపథ్యంలో, జిల్లా స్థాయి డివిజనల్ రెవిన్యూ అధికారి బైరిపల్లి గ్రామ సచివాలయం వద్దకు విచ్చేసి గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు గ్రామ రైతులతో సమావేశమై, క్వారీపై గల వారి వారి అభిప్రాయాలను రికార్డు చేసుకోవడం అయినది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ రైతులు, మండల రెవెన్యూ స్థాయి అధికారులు, మండల డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు

**విజయవాడ :** ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని రాజకీయ కారణాలతో బహిష్కరించిన పార్టీగా ప్రజల్లో ఛీత్కారాలను ఎదుర్కొంటున్న వైసీపీ.. తమపై ప్రజాగ్రహం వెల్లువెత్తే అవకాశాలను గుర్తించినట్లుగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజా ప్రతినిధి పని.. అసెంబ్లీకి హాజరై.. చట్టాలు చేయడంలో పాలు పంచుకోవడం.. తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడమే. బయట దందాలు చేసుకుంటామని.. రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్యే పదవి అవసరం లేదు. బాధ్యతలు నిర్వహిస్తేనే పదవి ఉంటుంది. ఇప్పటి వరకూ వైసీపీ ఎమ్మెల్యేల్లా ఎవరూ వ్యవహరించలేదు.ఇది వైపరీత్యం కిందకే వస్తుంది. అందుకే ప్రజలు కూడా వీరి గురించి ఆలోచించాల్సిన పరిస్థితిలో పడ్డారు.జగన్ మోహన్ రెడ్డి తనకు అనుకూల మీడియాతో సమావేశం పెట్టినా.. వారు కూడా అసెంబ్లీకి ఎందుకు వెళ్లరని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ జాతీయ మీడియాకు చెందిన రిపోర్టర్ ఇదే ప్రశ్న అడిగారు. ఇక్కడ ప్రెస్మీట్లు పెట్టి గంటల తరబడి మాట్లాడే బదులు ఆ చెప్పేదేదో అసెంబ్లీకే వెళ్లి చెప్పవచ్చు కదా అని అడిగితే జగన్ సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడ్డారు. జాతీయ మీడియాలోనూ ఆయన వ్యవహారశైలి, చేస్తున్న రాజకీయంపై చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ఆయన రాజకీయాలపై విమర్శలు వస్తున్నాయిఅసెంబ్లీకి హాజరు కాని వాళ్లకు జీతభత్యాలు ఆపేయడం, అనర్హతా వేటు వేయడంపై సముచితమని.. ముఖ్యంగా.. సరైన కారణం లేకుండా.. చిన్నపిల్లల్లా చట్ట విరుద్ధమైన డిమాండ్లను పెట్టి.. అవి ఇస్తేనే వస్తామని మంకుపట్టు పట్టే రాజకీయ నేతలకు షాక్ ట్రీట్ మెంట్ అవసరమని భావిస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటివి



పెరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు ఇలాంటి తప్పుడు పనులు చేయుకండా శిక్షించాల్సిందేనన్న భావన ఉంది. అందులో భాగంగానే .. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఈ అంశాన్ని విస్తృతంగా చర్చల్లోకి పెడుతున్నారు. ప్రజల్లో కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై చర్చ జరుగుతోంది.గతంలో పార్టీల అధినేతలు అసెంబ్లీని బహిష్కరించారు కానీ మొత్తం ఎమ్మెల్యేలు కూడా వెళ్లవద్దని ఎవరూ నిర్ణయం తీసుకోలేదు. ఆ తరహాలోనే జగన్ కూడా.. ఇప్పుడు తన విధానం మార్చుకుని పార్టీ ఎమ్మెల్యేలను పంపించాలని.. తాను మాత్రం దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. మాట్లాడే అవకాశం వస్తే తాము అసెంబ్లీకి వస్తామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఇప్పటికే మీడియాకు చెప్పారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాట్లాడే అవకాశం ఇస్తామని అంటున్నారు. వారు అసెంబ్లీకి వెళ్తేనే కదా మాట్లాడే అవకాశం ఇస్తారో లేదో తెలిసేది. అందుకే.. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఆయనకు ఓ ఆత్మన్యూనతాభావం ఉంది. అసెంబ్లీలో ఎవరైనా బాగా మాట్లాడితే.. తనను డామినేట్ చేశారనుకుంటారు. ఆ భావన పెరిగితే.. పంపినా డ్రామాలాడి బయటకు వచ్చేలా చేస్తారు.

# టీటీడీ కేంద్రంగా రాజుకున్న రాజకీయం

**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానాలను రాజకీయాలు వదిలి పెట్టడం లేదు. తాజాగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అలిపిరి వద్ద ఓ విగ్రహం పడి ఉందని .. ఈ విగ్రహం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైందవ ధర్మం పట్ల తీవ్ర నిర్లక్ష్యం జరిగిందన్నారు. తక్షణమే టీటీడీ చైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని, సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ ఆ విగ్రహం ఉంది. టీటీడీ చైర్మన్ ఆరోపణలపై టీటీడీ బోర్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దపు, అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ...తిరుమల పవిత్రత టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు కి చెందిన ఓ భక్తుడు శనీశ్వరుడు విగ్రహం ఆర్డర్ ఇచ్చాడని.. శిల్పం తయారీలో లోపం రావడంతో.....ఆ రాతివిగ్రహం అక్కడ పడేశారని.. గత పదేళ్లుగా ఆ విగ్రహం ఆ ప్రాంతంలోనే ఉంది....నేడు కరుణాకర్ రెడ్డి ఆ విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహమని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రక్కా ప్లాన్ ప్రకారం ఆ విగ్రహం చుట్టుప్రక్కల నిన్న రాత్రి మద్యంసీసాలు పడేసి... పనిగట్టుకొని టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో శ్రీవారి ఆలయంలోని రాములవారి ఉత్సవవిగ్రహానికి వేలు విరిగిపోయింది ..మూడున్నర సంవత్సరాలు పట్టించుకున్న పాపానపోలేదు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాములవారి విగ్రహానికి ఆగమశాస్త్రం ప్రకారం మరమ్మత్తు చేశాన్నారు. స్వామివారి పట్ల ఇంత నిర్లక్ష్యం ఉన్న నువ్వా..? హిందుత్వం గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని మరో బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు హెచ్చరించారు. ఇంట్లో ఆచరించే మత విశ్వాసాలు వేరు...బయట రాజకీయ ఉనికి కోసం, ధనర్జాన కోసం హిందువుడిలా కరుణాకర్ రెడ్డి నటిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ఉనికి కోసం, మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో....భూమన కరుణాకర్ రెడ్డి దిగజారిపోయారని మరో సభ్యుడు దివాకర్ రెడ్డి అన్నారు. టీటీడీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం చాలా దారుణమనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక...అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే పనిగట్టుకున్నారని.. మహావిష్ణువు విగ్రహానికి.... అసంపూర్ణమైన శనిభగవానుడి విగ్రహానికి తేడా తెలీదని విమర్శించారు. ఇలాగే ఉంటే.... కరుణాకర్ రెడ్డిని ప్రజలు తిరగబడి తరమికొట్టడం ఖామమని మరో సభ్యురాలు పనబాక లక్ష్మి విమర్శించారు. అలిపిరి సమీపంలో ఉన్న విగ్రహం శనేశ్వరుడిది అని 22 సంవత్సరాల నుండి అక్కడే ఉందని స్తపతి గురుస్వామి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. రాయచెరువు రోడ్డు లో తాము నివాసం ఉండగా విగ్రహం సిద్దం చేశామని.. ఆ



విగ్రహం తయారు చేయమని ఆర్డర్ ఇచ్చిన ఆ దాత మరణించారు. ఆ స్థలం సరిపోకపోవడంతో అక్కడి నుంచి అలిపిరి మార్చామన్నారు. బాంబు దాడి ఘటన అనంతరం అక్కడి నుంచి ఖాళీ చేయించారని.. దీంతో చిన్న విగ్రహాలను తీసుకుని ఆ విగ్రహం అక్కడే వదిలేసి వెళ్లామని తెలిపారు. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతున్నారని భూమన ఆరోపించారు. ఆది శనీశ్వర విగ్రహం అని చెప్తున్నారు. శంకు చక్రాలు ధరించిన విగ్రహం ఎలా శనీశ్వర విగ్రహము అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఆది శిల్పి చెక్కి పడేశారు అని నిరక్ష్యంగా పడేశారు నిరక్ష్యపు సమాధానం చెప్తున్నారని మండిపడ్డారు. నాపై తప్పుడు కేసు పెట్టీ, జైల్లో వేసినా నేను చెప్తూనే ఉంటానన్నారు. తాను హిందూ ధర్మం పట్ల పూర్తి నమ్మకం ఉన్నవాడిని, నాపై ఎన్ని సార్లు దుష్ప్రచారం చేసిన ఎవ్వరు నమ్మరన్నారు.

## కామ్రేడ్ సి.చెన్నకేశవులుని పరామర్శిస్తున్న
## సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 17:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి కామ్రేడ్ సి. చెన్నకేశవులు స్వగ్రామం అయిన పలమనేరు వారి ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, పార్టీ నాయకులు వి. రమేష్, కే రామమూర్తి, గుడియాత్తం అఖిల భారత యువజన సమైక్య ఏ.ఐ.వై.ఎఫ్ అధ్యక్షులు ప్రకాష్‌లు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు మాట్లాడుతూ కామ్రేడ్ చెన్నకేశవులు ఆరోగ్యం మెరుగుపడి యధావి ధిగా పలమనేరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ధైర్యాన్ని కల్పించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంపరిధిలోని బాధితులకు ముఖ్య మంత్రిసహాయనిధి చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చిన బొజ్జల బృందమ్మ . రాష్ట్రంలో ఏ నియోజకవ ర్గంలో లేని విధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అడిగిన వెంటనే ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి సహాయ నిధి మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదములు తెలిపిన బొజ్జల బృందమ్మ తొట్టంబేడు మండల పరిధిలో పదిమంది బాధితులకు 13,65,289 విలువ గల చెక్కుల మంజురు. బుధవారం పంపిణి చేసిన చెక్కులు చియ్యవరం గ్రామం నందు కె. సుబ్బయ్య కు 40,786, వి.ఏకంబరం భార్యకు1,04,979, కాసారం పంచాయతీ గొట్టిపూడి గ్రామం నందు రాధికా1,72,105,పెద్ద సింగమాల గ్రామం నందు వై. రవీంద్ర రెడ్డి,1,29,231.పూడి గ్రామంలో రామనాయుడు కి 46,084 రూపాయలు. బోనుపల్లిగ్రామం నందు బి జనార్ధన్ 81,739, కొత్తకండ్రిగ గ్రామం లో వెంకటసుబ్బమ్మ 40,04. ఈ కార్యక్రమంలో రంగినేని చెంచయ్య నాయుడు, గాలి మురళి నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, కొన్నలి రమేష్, మల్లీశ్వరి, బాలాజీ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న వ్యక్తిని లేపి మరీ గొడ్డును బాదినట్లు బాదిన వ్యక్తులు
### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు, న్యాయం జరిగేన

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**



పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ మీడియాకు వెల్లడించిన వివరాల మేరకు మంగళవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బాలేపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి వారి అనుచరులు కొంతమంది నన్ను నిద్ర లేపి మాట్లాడే పని ఉందని తీసుకెళ్లి ఇష్టానుసారం గోడ్డును బాదినట్లు బాధి, ఒంటిపైన వాతలు పడేలా పైపుతో దాడి చేసినట్లు వాపోయాడు. అకారణంగా ఎందుకు నన్ను కొడుతున్నారని ప్రశ్నించగా నానా దుర్భసలాడుతూ మరోసారి మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయాలకు వైద్యం చేయించుకున్నా రు. నన్ను బాదినట్టు మరెవరినైనా బాధి ఉంటే వాళ్ళు బతికుండే వాళ్ళు కాదు. ఘటనపై బైరెడ్డి పల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము, మేస్త్రి పని చేసుకుంటూ బతుకుతున్న నన్ను అకార ణంగా కొట్టి ఊర్లో తలెత్తుకొని చేయడం బాధించింది. దయచేసి నన్ను కొట్టిన వ్యక్తులపై కేసు నమోదు చేసి మరెవరికి ఇలాంటి ఘటనలు తావు లేకుండా న్యాయం చేయాల్సిందిగా కోరాడు.

## కమ్మకండిగా పంచాయతీ గ్రామస్తులకు
## అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**



కమ్మకండిగ పంచాయతీలో ఉన్న గ్రామస్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. ఎస్ఆర్ పురం మండలం మంగ ళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఎగువ కమ్మకండిగా పంచాయతీలో ఉన్న వాగు పొంగి పొరడంతో కమ్మకండిగా దిగువ కమ్మ కండిగ వడ్డి ఇండ్లు మిట్ట హరిజనవాడ, నాలుగు గ్రామాలకు రాకపోకల అంతరా యం ఏర్పడింది. ఈ సంఘటన తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వెంటనే స్పందించి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో మాట్లాడి ఆ గ్రామాలకు ప్రత్యామ్నా య ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ కు తెలియజేశారు. అలాగే ఆ గ్రామానికి కల్వర్టు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామ ని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఎగవ కమ్మ కండిగ పంచాయతీ గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే మండల అధికారులు వర్షానికి పొంగిపొర్లిన వాగును పరిశీలించారు.

## మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే విధంగా యువత తయారు కావాలి. ఏ దేశంలో చూసినా భారతీయులు అధిక తలసరి ఆదాయం కలిగి ఉన్నారు. నాలెడ్జ్ అకానమీ వల్లే ఇదంతా సాధ్యమైంది. సంపద సృష్టి కోసం మంచి ప్రభుత్వ విధానాలు ఉండాలి. భారత్‌ను అగ్రస్థానంలో నిలపడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. 2047 నాటికి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. మహిళల భద్రత విషయంలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్టు ఇటీవల సర్వేలో తేలింది. విశాఖలో అద్భుత వాతావరణం ఉంది.. సముద్రం, అందమైన కొండలు ఉన్నాయి. అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందింది" అని చంద్రబాబు తెలిపారు. ఈ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## ఇది ఆరంభం మాత్రమే..
## ఇంకా ఎన్నో సంస్థలతో చర్చలు జరుగుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం" అని లోకేశ్ వివరించారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కేపీ నగర్‌లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా పార్కు వద్ద రహదారులను శుభ్రంచేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు పండగలా జరుగుతాయని.. స్వచ్ఛ ఉత్సవం ఇతివృత్తంతో క్లీన్, గ్రీన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ లక్ష్యాలుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాలను, పబ్లిక్ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల క్షేమం, సంక్షేమానికి కృషిచేయడం వంటివి చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా తొలి అడుగుగా మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయ బాటిళ్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, శాఖల కార్యాలయాల్లోనూ ఇదేవిధమైన చర్యలు తీసుకొని.. దశల వారీగా ప్రజలను కూడా ఈ మంచి ప్రయత్నానికి చేరువచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను వివిధ ఇతివృత్తాలతో నిర్వహించడం జరుగుతోందని.. గౌరవ ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను స్వచ్ఛతపై చైతన్యవంతులను చేస్తున్నారన్నారు.

**అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం:**

నిర్లక్ష్యానికి గురైన అమృత్ కార్యక్రమానికి జీవం పోస్తూ త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని.. అయినా గౌరవ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని.. ఒకవైపు అప్పులు తీరుస్తూనే మరోవైపు ప్రజలకిచ్చిన హామీల మేరకు సూపర్ 6 పథకాలను అమలుచేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసి 85 లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని.. ఈ చెత్తను ఏడాదిలోగా తొలగించాలని గత అక్టోబర్ 2న గౌరవ ముఖ్యమంత్రి సూచించారని.. ఇప్పటివరకు 83 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగించామన్నారు. మరో అయిదు రోజుల్లో మిగిలిన చెత్తనూ తొలగిస్తామన్నారు. ఇందుకు కృషిచేసిన స్వచ్ఛ భారత్ కార్పొరేషన్, మునిసిపల్ శాఖ ఇంజనీర్లు, కమిషనర్లు ఇలా ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జపాన్, సింగపూర్ తదితర దేశాల్లోని రహదారులపై చెత్త మచ్చుకైనా కనిపించదని... ఇదేవిధమైన స్వచ్ఛత దిశగా సమష్టిగా ముందుకు కదలాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, చక్కని రహదారులు, వాన నీరు నిలవని పరిస్థితులు వంటివి పట్టణ ప్రాంతాల ప్రజలుకోరుకుంటారని.. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వీటికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కొత్తగా ఆరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి బి. అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, మెప్మా ఎండి తేజ్ భరత్, 1 0వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, విఎంసి అధికారులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా
## శ్రీకాళహస్తిలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**

శ్రీకాళహస్తి భారత ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియం నందు సుమారు 217 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్ మొదటగా కోలా ఆనంద్ రక్త దానంతో కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. తిరుపతి రుయా హాస్పిటల్, గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తి వారు, రక్షణ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ మురళీకృష్ణ, మెడికల్ ఆఫీసర్ మధు, సిబ్బంది ఉమాదేవి, మణేమ్మ, జయ బాలాజీ, తాజిద, సుభాష్, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా పదాధికారులు బి డి బాలాజీ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, శాగణం శైలజ, మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, సీనియర్లు పుల్లయ్య నాయుడు, కోలా గోవర్ధన్, గరికపాటి రమేష్ బాబు, ప్రజ్ఞ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
## జన్మదిన వేడుకల్లో అన్నదాన కార్యక్రమం




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్, సెప్టెంబర్ 17:**
శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ అమరజ్యోతి కళ్యాణమండపం వద్ద బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు అన్నదానంలో భాగస్వాములయ్యారు. ప్రజలతోపాటు యువత, మహిళలు, వృద్ధులు విశేషంగా హాజరై మోడీపై తమకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. సాధారణ కుటుంబం నుండి ఎదిగి దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్న మోడీ నిరాడంబరతకు, ప్రజాసేవకు ప్రతీక. ఆయన జీవితం మొత్తం పేదల కోసం, రైతుల కోసం, యువత కోసం, మహిళల అభ్యున్నతి కోసం అంకితం అయింది. ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది ప్రజల జీవితాలను మార్చాయి అని కొనియాడారు. అలాగే మోడీ శక్తివంతమైన భారత దేశాన్ని నిర్మించేందుకు నిరంతర కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వం వల్ల ప్రపంచ వేదికపై భారత్ గౌరవనీయ స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజా సేవ పట్ల అచంచల విశ్వాసం కలిగిన మోడీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి దేశాభివృద్ధి పథంలో నడవాలని డాక్టర్ చంద్రప్ప పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు డాక్టర్ చంద్రప్ప చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, మోడీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, హెల్పింగ్ హాండ్ స్ వ్యవస్థాపకులు మునీర్ భాష ,బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ, లతా, పోలింగ్ బూత్ సభ్యులు జ్యోతి, రవళి, కళ్యాణి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ అధ్యక్షులు సన్మానించిన
## టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ , సెప్టెంబర్ 17:**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పిఎసిఎస్ ఏర్పేడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ రెడ్డి బత్తిరెడ్డిలకు టిడిపి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ సన్మానం బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన వారికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో పదవులు లభిస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ కష్టపడిన వాడిని గుర్తించి పార్టీలకు అతీతంగా పదవులు తీసుకున్న వారు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ కంటా రమేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
వెదురుకుప్పం మండలంలో అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదిన వేడుకలు సందర్భంగా ఆవు దేవర నందీశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం చేయడం జరిగింది.అలాగే నరేంద్ర మోదీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి పాలభిషేకం ఘనంగా నిర్వహించిన తర్వాత అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి రాజేంద్రన్,జిల్లా ఉపాధ్యక్షులు మణివర్మ, తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్చంద్, మండల క్లస్టర్ మోహన్ మురళి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చాణిక్య, మండల అధ్యక్షుడు లోకనాధ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమురాజు, శంకర్ రెడ్డి, కనకమ్మ, రామకృష్ణ రెడ్డి, బాలాజీ, గోపి, హనుమంత్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, రాజేంద్ర రెడ్డి, కోశాధికారి మురళి, గుణ శేఖర్ రెడ్డి, నరసింహ రెడ్డి, మురళి, తిరుమల రెడ్డి, ప్రకాష్, శేఖర్, విజయ్, గోవింద రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితర కూటమి నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం




**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
వెదురుకుప్పం మండలకేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ యాదవ్, బిజేపి సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోడిరెడ్డి హనుమంత రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణుక్య ప్రతాప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి, ఇనాం కొత్తూరు పంచాయతీ సర్పంచ్ కటారి మోహన్ రెడ్డి బీసీ మోర్చా అధ్యక్షుడు మురళి, బిజెపి నాయకులు సోము యువ నాయకులు మురళి. తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఇంచార్జ్ రెస్కో డైరెక్టర్ ఎన్ ఎస్ తులసీనాథ్ ఆధ్వర్యంలో
# భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను కుప్పం బిజెపి ఇంచార్జ్ రెస్కో డైరెక్టర్ ఎన్ ఎస్ తులసీనాథ్ ఆధ్వర్యంలో నిరాడంబరంగా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ కుప్పం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు రక్తాన్ని ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఉన్న అభిమానంతోనే తమ రక్తదానం చేసినట్టు దేశానికి నరేంద్ర మోడీ సేవ చేస్తున్నందున తమ వంతు దేశానికి తాము కూడా ఈ విధంగా పేద ప్రజలకు సహాయ పడాలని చేస్తున్నట్టు విద్యార్థుల విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థి దశలోని తమకు దేశం సేవా కార్యక్రమాల గురించి వివరించిన అధ్యాపక బృందం వారు తమకు మార్గదర్శకులను వారు విద్యార్థిని విద్యార్థులు పేర్కొ న్నారు. కుప్పం బిజెపి ఇంచార్జ్ రెస్కో డైరెక్టర్ తులసీనాథ్ మాట్లాడుతూ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సంద ర్భంగా రక్తదానం చేసేందుకు వచ్చిన విద్యార్థి విద్యార్థులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు అర్బన్ డెవలప్మెంట్ అథారి టీ చైర్మన్ డాక్టర్ సురేష్, కుప్పం బిజెపి ఇన్చార్జ్ రెస్కో డైరెక్టర్ తులసి నాథ్, కుప్పం ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ కాశీనాథ్, కుప్పం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడివేలు, బిజెపి నాయకులు డాక్టర్ ఆంజనేయప్ప, రాణి జనార్దన్ రెడ్డి, బెల్లాల నాగరాజు, బియ్యం కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, మాజీ జెడ్పి టిసి రాజ్ కుమార్, టిడిపి నాయకులు కన్నన్, బాబు, కుప్పం ప్రభుత్వ వైద్యశాల కుప్పం ప్రభుత్వం వైద్యశాల సూపర్డెంట్ విజయ లక్ష్మి, డాక్టర్ సిబ్బంది, వైద్య కళాశాల సిబ్బంది ఇంకా పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్17:**
చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తాజాగా తీసుకున్న మహిళల ఆరోగ్యం కోసం రూపొందించిన కార్యక్రమం స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి , పుంగనూరు, పూతలపట్టు, నగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మాదాస్ లోకేష్, పులిచెర్ల మండల బిజెపి అధ్యక్షురాలు మోబిన, రొంపిచెర్ల ఏఎంసీ డైరెక్టర్ విజయ్, పూర్వాధ్యక్షుడు మునిరత్నం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు వాసుదేవ, మండల ప్రధాన కార్యదర్శి లోకేష్, పులిచెర్ల మండలం బిజెపి ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ నాయుడు, పార్థసారథి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఆధ్వర్యంలోపోషణ మాసోత్సవం

**కల్లూరు,ఎచిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**





పులిచెర్లమండలం106 రామిరెడ్డిగారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వాణి శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మసో హెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు తల్లిదండ్రుల సంరక్షణ గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత, హెచ్ఎం శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు.. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ లక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి సాజిదా, సంఘమిత్ర లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, బుజ్జమ్మ, స్వాతి, సురేఖ, జబీనా, దేవ రాజమ్మ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా ఎంపికైన పల్లెటూరు కుర్రోడు

**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్: సెప్టెంబర్ 17:**



అక్షరం నాలుగు అక్షరాలే నేర్చుకుంటే జీవితానికి దిక్సూచి, ఈ అక్షరాలను అభ్యసించి కష్టాలు ఎదురైన మొక్క వోణి సంకల్పంతో అనుకున్న ఆశయాన్ని నెరవేర్చుకుని జీవితంలో మెరిశారు.. సాధారణ రైతు కుటుంబమైన తల్లిదండ్రుల అక్షరాస్యత తక్కువైనా అవేవీ ఆ పల్లెటూరు కుర్రోడు ముందు నిలువలేదు, జీవితానికి లక్ష్యం ఏర్పరచుకొని ఆ దిశగా సాగాడు, చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మతుకువారిపల్లెకు చెందిన వెంకటరమణ, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు రవి ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. 2025 డీఎస్సీలో ప్రతిభచాటి ఉపాధ్యాయ పోస్టుకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు సన్నిహితులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్డిఎస్ఎస్ పైలెట్ ప్రాజెక్ట్‌గా
## పెనుమురును ఎంపిక చేయండి
### టీడీపీ అధ్యక్షులు రుద్రయ్య నాయుడు

**పెనుమురు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17 :**
పెనుమురు మండలంలో అధికంగా వెనుకబడిన గ్రామాలు ఉన్నాయని కావున నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఆర్డిఎస్ఎస్ పైలెట్ ప్రాజెక్ట్‌గా పెనుమురు మండలాన్ని ఎంపిక చేయాలనీ మండల టీడీపీ అధ్యక్షులు రుద్రయ్య నాయుడు సిఏండికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. జీడీనెల్లూరు శాసన సభ్యులు థామస్ సహకారంతో మా మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను కోరారు. పైలెట్ ప్రాజెక్ట్ వలన గ్రామ స్థాయి నుంచి నూతన అదునాతన విద్యుత్ పోల్స్, లైన్స్‌తో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఆయన సూచించారు.

## కుప్పంలో ఘనంగా విశ్వకర్మ జయంతి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17:**
కుప్పం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనం నందు విశ్వ బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కమ్యూనిటీ భవనం నందు బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు, హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేపి ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కౌన్సిలర్ సురేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండన కుప్పం బాబు, రాజారామ్ తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతిస్తూ, ఘనంగా సన్మానించారు. చివరగా సహపంక్తి భోజనంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులు మునిరత్న ఆచారి, కన్నన్ ఆచారి, వెంకటేష్ ఆచారి, ఆనంద్ ఆచారి, బాబు ఆచారి, రామలింగం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల ఎంపిక కార్యక్రమం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 17 :**
కుప్పం పట్టణంలోని బాలురఉన్నత పాఠశాల నందు బుధవారం నాడు సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభా వంతుల పరికరాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డాక్టర్ సురేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలను అందించడానికి ఎంపిక కార్య క్రమాన్ని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు సర్వ శిక్ష అభియాన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ఎంపిక కాబడిన వారికి అవసరమైన పరికరాలను ఆలింకో సంస్థ ద్వారా పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభా వంతుల అభివృద్ధికి ఎంత గానో సహకరి స్తుందన్నారు. నియోజక వర్గ పరిధిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విభిన్న ప్రతిభావంతులు జననాయకుడు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రికి తమ పరిస్థితులను విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఇది గుర్తించిన ముఖ్య మంత్రి మూడు చక్రాల వాహనాలను, వినికిడి యంత్రాల ను విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి శిబిరంలో నియోజకవర్గ పరిధిలో సుమారు 150 మందికి పైగా విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారని, వీరందరిని పరీక్షించి వారికి అవసరమైన యంత్రాలను అలింకో సంస్థ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణవిభాగ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, టిడిపి విస్తరణవిభాగం కమిటీ సభ్యులు బెండన కుప్పం బాబు, రాజారామ్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143